ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
కార్పొరేట్ కార్యాలయం :: విజయవాడ

నుండి
చీఫ్ జనరల్ మేనేజర్/ ఆర్‌ఏసి ,
ఎ.పి.సి.పి.డి.సి.ఎల్
విజయవాడ – 520 008

వరకు
శ్రీ సి. వి. మోహన్ రావు,
సెక్రటరీ,
రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం
రేపల్లె -522 265, గుంటూరు జిల్లా

**లేఖ సంఖ్య: సి.జి.యమ్./ఆర్‌ఏసి/ సి.పి.డి.సి.ఎల్ / విజయవాడ/F. 76/డి. నెం. 346 /24, ది.17-01-24**

**అయ్యా!**

**విషయం:-** ఎ.పి.సి.పి.డి.సి.ఎల్- ఆర్.ఏ.సి.- ఆర్థిక సం. **2024-25**నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు మీ అభ్యంతరాలు/ సలహాలకు ఎ.పి.సి.పి.డి.సి. ఎల్ సమాధానములు – పొందుపరచుట

**సూచిక:-** శ్రీ సి. వి. మోహన్ రావు గారి లేఖ తేది: 04.01.2021

***

ఆర్థిక సం. 2024-25 నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు శ్రీ సి. వి. మోహన్ రావు, రేపల్లె వారు పంపిన అభ్యంతరాలు మరియు సలహాలు పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచతమైనది.

**<u>అభ్యంతరములు మరియు సమాధానములు</u> :**

ప్రస్తుతము అమలులో వున్న విద్యుత్ ఎనర్జీ చార్జీలను ఏ కేటగిరికి పెంచమని యధావిధిగా 2023-24 ఎనర్జీ చార్జీలనే 2024-25 ఆర్థిక సం॥మునకు గూడా అమలు చేస్తామని విద్యుత్ శాఖా మంత్రివర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారు ఇటీవల దినపత్రికల ద్వారా తెలియజేసినారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్న అన్ని పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్స్ లలోను, తెలంగాణా విడిపోయిన తరువాత ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ లో వున్న మూడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలలో 2023-24 ఆర్థిక సంవత్సరము వరకు, ఎనర్జీ చార్జీలను అన్ని కేటగిరీలలో, యూనిట్ కి ఒకే రేటును అమలు చేసినాయి.

కాని, 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ప్రతిపాదించిన టారిఫ్ షెడ్యూలు దాఖలా, ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ లో వున్న మూడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఎవరికివారు, వారి ఇష్టానుసారము, వారికి తోచిన విధముగా కేవలము గృహ వినియోగ కేటగిరి క్రింద ఎనర్జీ చార్జీలను, 0-225 యూనిట్ల వరకు, యూనిట్ కు విపరీతముగా పెంచి, ప్రతిపాదించినారు.

| యూనిట్లు | ప్రస్తుతము అమలులో వున్న ఎనర్జీ చార్జీలు | 2024-25 సం॥నకు ప్రతిపాదించిన ఎనర్జీ చార్జీలు | | |
|---|---|---|---|---|
| | | **APCPDCL** | **APEPDCL** | **APSPDCL** |
| 0-30 | 1.90 | 4.37 | 3.91 | 5.49 |
| 31-75 | 3.00 | 4.52 | 4.57 | 6.49 |
| 76-125 | 4.50 | 5.83 | 4.91 | 6.49 |
| 126-225 | 6.00 | 6.67 | 6.00 | 6.49 |

ఎనర్జీ ఛార్జీలతో పాటు ట్రూ అప్ ఛార్జీలు, వినియోగపు ఛార్జీ, ఫిక్స్డ్ ఛార్జీ, కస్టమర్ ఛార్జీ, విద్యుత్ డ్యూటీ, సర్ ఛార్జీలతో పాటు చాలా అధికముగా వసూలు చేయుచున్నారు. నిత్యజీవితములో ప్రతి వస్తువు రేటు పెరిగిన పరిస్థితులలో ఇప్పటికే ప్రతినెలా అప్పులు చేసి సకాలములో విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఆర్థికంగా అవస్థలు పడుతున్న, విద్యుత్ వినియోగదార్ల ఆర్థిక పరిస్థితిని పరిగణలోనికి తీసుకొని, గౌ॥లైన రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గారు చెప్పిన విధముగా ఎనర్జీ ఛార్జీలలో ఎటువంటి మార్పులు లేకుండా, ప్రస్తుతము 2023-24 ఆర్థిక సంవత్సరములో అమలులో వున్న ఎనర్జీ ఛార్జీలనే రాష్ట్రములోని మూడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల ద్వారా అమలు చేయవలసినదిగా కోరుచున్నాము.

**సమాధానము**: జి.ఒ.ఆర్.టి సంఖ్య 161, తేదీ 15.11.2021 ప్రకారము విద్యుత్ సంస్థలు ప్రభుత్వ సబ్సిడీని పరిగణనలోకి తీసుకోకుండా టారీఫ్ పిటీషన్ ను దాఖలు చేశాయి. అయితే ప్రభుత్వ సబ్సిడీని పరిగణనలోనికి తీసుకొని టారిఫ్ ఉత్తర్వులు జారీ చేయుట గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. ఈ విధానము ప్రకారము ఆ॥సం॥ 2022-23, 2023-24నకు టారిఫ్ ఉత్తర్వులు జారీ చేయడమైనది. ట్రూ అప్ ఛార్జీలు, ఫిక్స్డ్ ఛార్జీ, కస్టమర్ ఛార్జీలు గౌరవ కమిషన్ వారి టారిఫ్ ఉత్తర్వుల అనుగుణంగానే అమలుచేయబడుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి విద్యుత్ సుంకం వసూలు చేయబడుతుంది.

గౌరవ కమిషన్ వారు ఆ. సం, 2024-25 యొక్క ఎ. ఆర్. ఆర్ ప్రతిపాదనలపై బహిరంగ విచారణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్., విశాఖపట్టణం నుండి తేది. 29.01.2024, 30.01.2024 మరియు 31.01.2024 వరకు 10.30 AM నుండి 1.00 PM వరకు మరియు 2.00 PM నుండి 4.30 PM వరకు జరుగుతాయి. జిల్లా కేంద్రాలలో లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ /ఆపరేషన్ మరియు ఇతర ఎగ్జిక్యూటివ్/డివిజనల్ ఇంజనీర్ /ఆపరేషన్ కార్యాలయములో ఈ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కలుగజేయబడినది. కావున మీరు పైన తెలిపిన తేదీలలో ఏదేని పైన తెలిపిన కార్యాలయములనందు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మీయొక్క సలహాలు/ అభ్యంతరములను తెలుపగలరు.

తమ విధేయులు

చీఫ్ జనరల్ మేనేజర్/ఆర్ఏసి
ఎ.పి.సి.పి.డి.సి.ఎల్, విజయవాడ

గౌరవ సెక్రటరీ / ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ / హైదరాబాదు వారికి నకలు సమర్పించడమైనది.